# బాధితుల వద్దకే ఆన్లైన్ ఎఫ్ఐఆర్ ద్వారా కేసు నమోదు...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- సంఘటన స్థలంలోని ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్...
- జిల్లాలో ఇప్పటివరకు ఐదు కేసులో నమోదు...



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) ప్రజలకు మరింత వేగవంతమైన సౌకర్యవంతమైన పోలీస్ సేవలు అందించాలని లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసిందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భారీ వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసే ఆన్లైన్ ఎఫ్ఐఆర్ విధానాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు నేరం జరిగిన తర్వాత శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు పోలీస్ స్టేషన్కు వెళ్లడం ఒక భారంగా మారకూడదని ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో ఈ విధంగా అమలులో ఉంటుందని తెలిపారు ఇప్పటికే ఈ విధానం ద్వారా జిల్లాలో ఐదు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుల పొద్దునుంచి ఫిర్యాదును స్వీకరిస్తారు ఫిర్యాదుదారుడు డయల్ 100 కు కాల్ చేసిన నేరుగా సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి ట్యాబ్ ల ద్వారా ఆన్లైన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాను రోడ్డు ప్రమాదాలు గొడవలు వంటి ఘటనల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సమయం అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తారు ఈ ఆన్లైన్ ఎఫ్ఐఆర్ విధానం ద్వారా లోటు ప్రమాదాలు గొడవలు దొంగతనాలు భార్యాభర్తల వివాదాలు వేధింపులు అనుమానాస్పద మృతులు వంటి కేసులను సంఘటన స్థలంలోని తక్షణం నమోదు చేసే అవకాశం కలుగుతుంది ఈ విధానం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించడమే కాకుండా పోలీస్ సేవలపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# ఎంపీ అర్వింద్ కృషితో బోధన్ నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సెక్షన్లు మంజూరు

- నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సైతం
- మరింత పెరగనున్న సిబ్బంది
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి నిరంతర కృషి ఫలితంగా బోధన్ నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సెక్షన్లు మంజూరు అయ్యాయి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవిఎస్) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకోబడింది ఈ నిర్ణయంతో బోధన్ కేంద్రీయ విద్యాలయంలో 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు అదనపు సెక్షన్లు నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో 3వ తరగతి నుండి 5వ తరగతులకు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయబడనున్నాయి.

అంతేకాకుండా నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం (సైన్స్ )కి సైతం అనుమతి లభించింది దీంతో తరగతికి 40 మంది చొప్పున మొత్తం సుమారు 320 మంది విద్యార్థులకు సిబిఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది అదే విధంగా రెండు కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకానికి మార్గం సుగమం కానుంది ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న అడ్మిషన్ సమస్యలకు కూడా ఉపశమనం కలిగించనుంది మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా మార్గం సుగమం అవుతుంది.

ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ అదనపు సెక్షన్ల మంజూరుకు కేంద్ర మంత్రి కి ఉన్నతాధికారులకి గతంలోనే విన్నవించానని ఈ సంవత్సరం నుండి అదనపు సెక్షన్లు మంజూరవడం ఆనందంగా ఉందన్నారు ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం నా ప్రాధాన్యత అని అంటూ కేంద్రీయ విద్యాలయాల్లో సౌకర్యాల విస్తరణ కోసం నా ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు జిల్లా ప్రజలు తల్లిదండ్రులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ అర్వింద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి....

**- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించే విధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరి శుభ్రంగా ఉండాలని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రేమిసెస్ మెయింటెనెన్స్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించడం పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉంచడం ద్వారా ప్రజలకు మంచి వాతావరణం కల్పించడమేనన్నారు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ రెండవ విడత మూల్యాంకనం ప్రారంభం...

జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 3 2026 బుధవారం నుండి రెండవ విడత మూల్యాంకనం ప్రారంభమవుతుందని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు రెండవ విడతలో భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం అర్థ శాస్త్రం సబ్జెక్టులలో మూల్యాంకనం ప్రారంభించబడుతుంది ప్రభుత్వ ప్రైవేటు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల మైనారిటీ కళాశాల సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ కస్తూర్బా గాంధీ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు పై సబ్జెక్ట్ బోధించే వారు విధిగా మూల్యాంకన కేంద్రంలో పని చేయుటకు ఉదయం 10 గంటలకు హాజరుకావలెను మీ కళాశాల లాగిన్లలో గల ఆర్డర్సు డౌన్లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ను తీసుకొని 18 3 2026 బుధవారం రోజున హాజరు కాగలరు ఎవరైనా అధ్యాపకుల ఆర్డర్స్ కళాశాల లాగిన్లలో గనక లేనప్పుడు కళాశాల నుండి రిలీవింగ్ ఆర్డర్తో క్యాంప్ ఆఫీసర్ ని సంప్రదించగలరు మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా టిజిబిఐఈ నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారి పై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# భార్యను చంపిన భర్త..

- ఏడాది క్రితం ప్రేమ వివాహం...



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో దారుణ సంఘటన చోటుచేసుకుంది నాలుగు నెలల గర్భవతి ఆయన భార్యపై భర్త కత్తితో దాడి చేసి చంపేశాడు మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం ప్రసాద్ రాణి దంపతుల కూతురు వైష్ణవి కోరుట్ల పట్టణానికి చెందిన చిత్తారి స్థాయిలో సాయపదంపతుల కుమారుడు హరిబాబుతో దాదాపు ఏడాదిన్నర క్రితం ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు ఇటీవల వైష్ణవి నాలుగో నెల గర్భవతి కావడంతో తల్లిగారింట్లో ఉంటుంది హరిబాబు కూడా భార్యతో ఉంటూ కోరుట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాడు సోమవారం రాత్రి ఇంట్లో వైష్ణవి హరిబాబు దంపతుల మధ్య గొడవ జరిగింది దీంతో కోపోద్రియకుడైన హరిబాబు వైష్ణవి ని కత్తితో విచక్షణారహితంగా దాడి చేయగా తీవ్ర రక్తస్రావంతో చనిపోయింది మంగళవారం తెల్లవారుజామున గదికి బయటనుంచి గొల్లెం పెట్టి హరిబాబు వెళ్లిపోయాడు నిద్ర వచ్చిన వైష్ణవి తల్లిదండ్రులు అనుమానంతో గది తలుపులు తీసి చూసేసరికి వైష్ణవి చనిపోయి ఉంది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ

- ఒకరి మృతి, ఇద్దరి పరిస్థితి విషమం

గద్వాల మార్చి 17 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొని ఒక విద్యార్థి అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే అయిజ కు చెందిన రాము (17) మిట్టదొడ్డి గ్రామానికి చెందిన విష్ణు (17), గద్వాల కు చెందిన వర్ధన్ ముగ్గురు స్నేహితులు. వీరు ఇంటర్ పూర్తి చేసి, నీట్ కోచింగ్ నిమిత్తం మంగళవారం హైదరాబాద్ వెళ్ళాల్సిఉంది. గద్వాల రైల్వేస్టేషన్ చేరుకొని టికెట్లు తీసుకున్న తర్వాత రైల్ ఆలస్యంగా వస్తుందని అనౌన్స్ చేయగా, వారు మిత్రుని బైక్ పై స్టేషన్ బయటికి వచ్చారు. రైల్వేస్టేషన్ సమీపంలో బైక్, ఆర్టీసీ బస్ బలంగా ఢీ కొన్నాయి.

ఇందులో అయిజకు చెందిన రాము అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తీవ్రంగా గాయపడిన విష్ణు, వర్ధన్ లను 108 అంబులెన్స్ ద్వారా గద్వాల ఏరియా ఆసుపత్రికి పంపారు.

డాక్టర్లు ప్రథమచికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి రెఫర్ చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# చెన్నమనేని వికాస్ రావును సన్మానించిన బిజెపి నేతలు



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) నూతనంగా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన చెన్నమనేని వికాస్ రావు కు వేములవాడ పట్టణంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి



నారాయణపేట టౌన్ మార్చి 17(వుదయం ప్రతినిధి): భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖదేవుల ఆశయాలను కొనసాగిద్దాం అన్ని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంక టేష్అన్నారు.మంగళవారం నారాయణపేట ప్రభుత్వ గ్రౌండ్ హైస్కూల్ గ్రౌండ్ లో పిడిఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 23 నుండి 30 వరకు భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖదే వుల 95 వ వర్ధంతి సభలను విస్తృతంగా జరుపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు సురేష్, నాయ కులు కురుమూర్తి ,నితిన్ రాకేష్ ,అనిల్ ,రాము ,అశోక్ తో పాటు తదితరులు పాల్గొ న్నారు.

# కేజీబీవీ పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్ను పూర్తిగా వినియోగించాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మార్చి 17 (వుదయం ప్రతినిధి): కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల్లో ఎలాంటి రాజీ లేకుండా కేటాయించిన బడ్జెట్ను పూర్తిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కెజిబివి పాఠశాలలలో మౌలిక సదుపాయాలు, ఖర్చులు తదితర అంశాలపై కెజిబివి పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీ పాఠశాలల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమతి లేకుండా ఎవ్వరినీ పాఠశాల ప్రాంగణంలోకి అనుమతించరాదని తెలిపారు. విద్యార్థినుల సంక్షేమం, భద్రత,సౌకర్యాల పరిరక్షణలో ప్రిన్సిపాళ్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, నాణ్యమైన ఆహారం, విద్యార్థినుల నిద్రకు తగిన వసతులు వంటి కనీస మౌలిక సదుపాయాలపై ఎలాంటి రాజీ పడరాదని తెలిపారు. పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్ను పూర్తిస్థాయిలో వినియోగించి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి,కేజీబీవీ ఫైనాన్స్ అధికారి మధుసుధన్, కోఆర్డినేటర్ హంపయ్య, సంబంధిత అధికారులు,కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్యాస్ అందరికి అందుబాటులో ఉంటుంది



గద్వాల మార్చి 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధాలవళ్ళ దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడందని ప్రజలు అపోహ పడుతున్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడనవసరము లేదు అని గద్వాల రాఘవేంద్ర గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ చెప్పడం జరిగింది. గృహ గ్యాస్ వినియోగధారులు గృహ అవసరాల నిమిత్యం వాడుకోవాలి తప్ప, ఇతర వ్యాపార వ్యవహారల వారికి అమ్ముకున్న వారిపై కేసులు చేసి గ్యాస్ కనెక్షన్ పూర్తిగా రద్దుచేస్తామని చెప్పడం జరిగింది. హోటళ్లకు వ్యాపార రీత్య కేంద్రము నుంచి బందు కావడం చేత గృహ వినియోగ దారులకు అధికంగా డబ్బులు ఇచ్చి తీసుకెళ్లడం జరుగుతుందని ఈ విషయం పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రజలు ఈ విషయం దృష్టిలో పెట్టకొని వ్యవహరించాలని, గతంలో ఇరవై రోజులకు ఒక సిలిండరు ఇచ్చేవారణి ప్రస్తుత పరినామాల దృష్ట్యా నలభై రోజుల నుండి నలభై అయిదు రోజులకు ఒక సిలిండరు ఇస్తున్నామని దయచేసి వ్యాపారస్థులకు, హోటళ్లకు ఇచ్చిన ఏడల మీకు ఇబ్బంది అవుతుందని ఒకవేళ విజిలెన్స్ అధికారులకు దొరికినా మీ కనెక్షన్ క్యాన్సల్ చెయ్యడమే కాక మీకు జరిమాన విడిస్తూ జైల్ శిక్ష విధిస్తారాణి ఈ విషయం పై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని గ్యాస్ విషయంలో ఎవ్వరూ ఆందోళన పడవలసిన అవసరం లేదని హెచ్ పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ పాండురంగ చెప్పడం జరిగింది.

# జీతం పెరిగినా హోదా పెరుగదు...

**- సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) ఉద్యోగులకు ఉపాధ్యాయులకు సంపన్న శ్రేణి వర్తించదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్ వివరించారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కేంద్రంలో ఉద్యోగాల్లో సంపన్న శ్రేణి రిజర్వేషన్ల వర్తింపు పై జీతం పెరిగినా హోదా పెరుగదని ఆదాయం ఒక్కటే సంపన్న శ్రేణికి కొలమానం కాదని సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నాన్ క్రీమిలేయర్ సర్టిఫికెట్ల జారీ సంపన్న శ్రేణి పై అవగాహన సమావేశంను నిర్వహించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ సర్ క్యులర్ నెంబర్ ఈ /424/2014 తేదీ 28 7 2014 ద్వారా ఇచ్చిన వివరణ ఉత్తర్వుల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉపాధ్యాయులకు క్రీమిలేయర్ వర్తించదని అదే విధంగా గ్రూప్ 3 గ్రూప్ 4 స్థాయిలో మొదట ఉద్యోగం పొంది పదోన్నతి ద్వారా వార్షిక ఆదాయం 8లక్షల రూపాయలు దాటినా వారు క్రీమిలేయర్ కింద కు రారని వారి పిల్లలు ఓ బీసీ లుగా పరిగణింప బడుతారని గ్రూప్ -1 స్థాయి గ్రూప్ -2 స్థాయి ఉద్యోగాల్లో నియామకం అయిన వారి పిల్లలు మాత్రమే సంపన్న శ్రేణి గా పరిగణలోకి వస్తారని వివరణలతో సహా వివరించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ పి హన్మంత్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్ రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పి అశోక్ రావు వివిధ సంఘాల ప్రతినిధులు మానాల కిషన్ సింగం గంగాధర్ పుప్పాల నర్సింగారావు ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్ధనలకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- ఈద్గా వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన నిర్మలా జగ్గారెడ్డి
- రూ. 3 కోట్ల తో ఈద్గా అభివృద్ధి కోసం ప్రతిపాదనలు



సంగారెడ్డి (వుదయం): సంగారెడ్డి పట్టణం లోని హాస్టల్ గడ్డ వద్ద గల ఈద్గా మైదానాన్ని సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ రోజున ఈద్గా వద్ద వేలాదిమంది ముస్లిం సోదరులు నమాజ్ లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని , ఈద్గా వద్దకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ రోజు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని , అవసరమైతే ట్రాఫిక్ ను నియంత్రించాలని సంగారెడ్డి రూరల్ సిఐ ని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి కోసం రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని, జగ్గారెడ్డి గారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని వివరించారు. ఈద్గా వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హఫీజ్, కౌన్సిలర్ నవాజ్, ఫాయిజ్ , ఈద్గా కమిటీ సభ్యులు అతీకుద్దిన్, బాబర్, షఫీ లతో పాటు మైనార్టీ నాయకులు అన్వర్, బబ్బు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వైద్య ఖర్చులకు ఉపాధ్యాయుల 18 వేల ఆర్థిక సాయం



నారాయణపేట టౌన్ మార్చి 17(వుదయం ప్రతినిధి): నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశా లలో 8వ తరగతి చదువుతు న్న అనురాధ అనే విద్యార్థిని గత కొన్ని రోజులుగా అనా రోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతున్నది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఉపాధ్యాయ బృందం అప్పంపల్లి లో ఉన్న అమ్మాయి ఇంటికి వెళ్లి అన్ని రకాలుగా ధైర్యం చెప్పి చికి త్స కోసం 18 వేల రూపాయ ల ఆర్థిక సహాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు భారతి పాఠశాల ఉపాధ్యా య బృందం ప్రతాప్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ రఘురాం రెడ్డి మంగళ శశిరేఖ నిర్మల శ్రీదేవి శిరీష మరియు శ్రీ సాయి కృష్ణ మాణిక్యప్ప వెంకటేష్ నితిన్ రెడ్డి పాల్గొన్నారు.

## తల్లీ కిడ్నీ దానంతో 33 ఏళ్ల కొడుకుకు నూతన జీవితం.

– "నా ప్రాణం కన్నా నా కొడుకు జీవితం ముఖ్యం



(సంగారెడ్డి వుదయం): తల్లి ప్రేమకు మించినది ఏదీ లేదని మరోసారి నిరూపితమైంది. అవయవ దానం ప్రాణాలను కాపాడగలదనే సత్యాన్ని వెలుగులోకి తెస్తూ, హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ వైద్యులు ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ (ఙూ=ణ)తో బాధపడుతున్న 33 ఏళ్ల యువకుడికి విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేసి నూతన జీవితం ప్రసాదించారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీ దీలీప్ జంపాల రిఫ్లక్స్ నెఫ్రోపతీ కారణంగా క్రానిక్ కిడ్నీ డిసీజ్‌తో బాధపడుతూ, కొంతకాలంగా రెగ్యులర్ హీమోడయాలసిస్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి క్రమంగా దిగజారడంతో, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ తప్ప మరే ప్రత్యామ్నాయం లేకుండా మారింది. ఈ కీలక సమయంలో, "నా ప్రాణం కన్నా నా కొడుకు జీవితం ముఖ్యం" అని భావించిన తల్లి తన కిడ్నీని దానం చేయడానికి ముందుకు రావడం కుటుంబానికి ఆశాకిరణంగా మారింది. వైద్యుల సమగ్ర పరిశీలన అనంతరం, కార్డియాలజీ, పల్మోనాలజీ, న్యూరాలజీ, యూరాలజీ తదితర విభాగాల నిపుణుల సమన్వయంతో అన్ని పరీక్షలు పూర్తి చేసి, 2023 మే 31న లైవ్ రిలేటెడ్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సను కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. మురళీనాథ్ వుక్కడల నేతృత్వంలోని ట్రాన్స్‌ప్లాంట్ నిపుణుల బృందం నిర్వహించింది. సర్జరీలో భాగంగా డోనర్ కిడ్నీని రోగి ఇలియాక్ రక్తనాళాలకు అనుసంధానం చేసి, సక్రమ రక్తప్రవాహాన్ని నిర్ధారించారు. అనంతరం మూత్ర ప్రవాహం సక్రమంగా ఉండేందుకు డీజే స్టెంట్ ఏర్పాటు చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. రోజుకు 5 లీటర్లకు పైగా మూత్ర ఉత్పత్తి కావడం, ట్రాన్స్‌ప్లాంట్ చేసిన కిడ్నీ సక్రమంగా పనిచేస్తోందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం రోగి స్థిరమైన పరిస్థితిలో ఉండగా, ఇమ్యునోసప్రెసివ్ థెరపీ కొనసాగిస్తూ డిశ్చార్జ్ చేశారు. "ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ ఉన్న రోగులకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఉత్తమ చికిత్స. ఇది వారి జీవితకాలాన్ని మాత్రమే కాకుండా జీవన నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది," అని డా. మురళీనాథ్ వుక్కడల తెలిపారు. వైద్యులు అవయవ దానం ప్రాణాలను రక్షించే మహోన్నత సేవ అని పేర్కొన్నారు. ముఖ్యంగా కుటుంబ సభ్యుల నుంచి లివింగ్ డోనర్ ట్రాన్స్‌ప్లాంట్లు మెరుగైన ఫలితాలు ఇస్తాయని, అర్హులైన రోగుల కోసం కుటుంబాలు ముందుకు రావాలని సూచించారు. మూడున్నర దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న యశోదా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, హైదరాబాద్‌లోని సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో నాలుగు ప్రముఖ ఆసుపత్రులతో సేవలు అందిస్తోంది. ఆధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన వైద్యులతో ప్రపంచ స్థాయి చికిత్సను అందిస్తూ, రోగుల ఆరోగ్యానికి కట్టుబడి ఉంది.

## అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకే రోజు ఆరు సాధారణ కాన్పులు



అలంపూర్ మార్చి 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ జి. చంద్రకళ నేతృత్వంలో ఒకే రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆరు సాధారణ కాన్పులను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీలకు 99 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి. మిగిలిన 1% జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే ఆదేశాలు ఉన్నాయి.

కావున ఉన్నతాధికారుల సలహాల సూచనలను మేరకే సాధారణ కాన్పులు చేయడం సాధ్యమైందని అన్నారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ విషయం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున నార్మల్ డెలివరీలు మా సిబ్బంది చేస్తున్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్ర కీలకం

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 17 (వుదయం ప్రతినిధి): ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించడానికి బూత్ లెవల్ ఏజెంట్స్‌ను నియమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పురోగతిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. ఈ ప్రక్రియ ఓటర్ల పేర్లు తొలగించేందుకు కాదని, ఒకే వ్యక్తికి సంబంధించిన డూప్లికేట్ ఓటర్ నమోదులను తొలగించడం, వలసల వల్ల వచ్చిన లోపాలను సరిచేయడం ద్వారా స్పష్టమైన, పారదర్శకమైన కొత్త ఓటరు జాబితాను తయారు చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. 2002 మరియు 2025 ఓటరు జాబితాలను పోల్చి ఓటర్లను ఏ, బి, సి, డి వర్గాలుగా విభజించి క్షేత్ర స్థాయిలో ధృవీకరణ జరుగుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా బూత్ లెవల్ ఏజెంట్స్ లను నియమించాలని సూచించారు. నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లకు అధికారిక ఐడీ కార్డులు అందజేయబడతాయని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు తప్పనిసరిగా ఆ గ్రామానికి చెందిన వారే ఉండాలని, తద్వారా క్షేత్ర స్థాయిలో ఓటర్ల వివరాల ధృవీకరణ, అవసరమైన పత్రాల సేకరణలో కీలకంగా పనిచేస్తారని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాను 1--2 రోజుల్లోగా సమర్పించాలని, వారికి మార్చి 25లోపు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గద్వాల్ పట్టణంలో పురోగతి సుమారు 48 శాతం మాత్రమే ఉన్నందున పనులను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్ల ద్వారా ఇంటింటి సర్వేలు నిర్వహించి, ఫారాల పంపిణీ మరియు సేకరణను చేపట్టనున్నట్లు తెలిపారు. వలసల కారణంగా ఓటర్ల వివరాల్లో ఉన్న సమస్యలతో పాటు కొత్తగా నమోదు అయిన ఓటర్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీలు, అధికారులు, సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏ.ఓ భూపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మంజుల,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా కలెక్టర్‌హోకార్యాలయం ముందు ఆశాల వంట వార్పు



గద్వాల మార్చి17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రము కలెక్టర్ కార్యాలయం ముందు ఆశావర్కర్లు గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారంగా అమలు చేయాలని సోమవారం నుండి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు మంగళవారం రోజు వంటా వార్పు కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆశాలు తెలుపడం జరిగింది. ఈ సందర్భగముగా సి ఐ టి యు అధ్యక్షులు ఉప్పేటి నర్సింలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంహోఇచ్చిన హామీల ప్రకారంగా ఆశాలకు ఇరవై వేల వేతనం యాబయ్ వేల ఇన్సూరెన్స్ చెయ్యాలని అసెంబ్లీ సమావేశాల లోహోజీవోను పాస్ చెయ్యాకాని ఆశాలకు మద్ధతుగా ప్రజటిస్తున్నానని చెప్పడం జరిగింది. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆశాలకు వేతనం పెంచి ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని ఆశాలు కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సి ఐ టి టు మద్దతుదారులు పాల్గొనడం జరిగింది.

## జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల



అలంపూర్ మార్చి 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రసిద్ధిగాంచిన జమ్ములమ్మ అమ్మవారిని వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పురేందర్ చైర్మన్ గారిని సన్మానించారు. ఆలయ విశేషాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి చైర్మన్ కి వివరించారు. మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ దర్శన కార్యక్రమంలో నాయకి బీచుపల్లి కుటుంబ సభ్యులు, భక్తులు కూడా పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్ట్



అలంపూర్ మార్చి 17 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా రాజోలి మండలంలో గ్రామపంచాయతి సిబ్బందిని మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర సిఐటీయు ఆధ్వర్యంలో 'చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమానికి గ్రామపంచాయతి కార్మికులు పిలుపు ఇచ్చారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ ఉద్యోగులతో సమాన గుర్తింపు, నెలకు 21 వేల రూపాయల వేతనం, సమాన బెనిఫిట్లు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ ప్రయోజనాలు తదితర అంశాలను డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీకి వెళ్లకుండా ఉండేలా గ్రామపంచాయతి కార్మికులను రాజోలి లో ముందస్తు అరెస్ట్ చేశారు.

## విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై అవగాహన



గద్వాల మార్చి 17 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అమలవుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, గద్వాల్‌లోని ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి డా. జి. విద్యుల్లత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై అవగాహన కల్పించడం, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈకో క్లబ్ కన్వీనర్ డా. ఎస్. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ ప్రమాదాలను వివరించారు. క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ కప్పులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ సామగ్రి వంటి ప్లాస్టిక్ వస్తువులు సౌకర్యం కోసం విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయని, అయితే అవి ఒక్కసారి వాడిన తర్వాత పారబోసి వేయబడటం వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా కరుగుటకు ఎన్నో సంవత్సరాలు పట్టడం వల్ల జీవవ్యవస్థ, వన్యప్రాణులు, జల వనరులకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ షేక్ ఖలందర్ బాషా మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పర్యావరణానికి మేలు చేసే అలవాట్లు అలవరచు కోవాలని, పరిశుభ్రమైన మరియు స్థిరమైన వాతావరణం కోసం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన కాలుష్య నియంత్రణ మండలి, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రభావాలపై అవగాహన పెరిగి, స్థిరమైన జీవన విధానాలపై అవగాహన ఏర్పడింది. విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. కార్యక్రమం చివరలో ప్లాస్టిక్ రహిత, పర్యావరణ అనుకూల సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిస్తూ ముగించారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి కళాశాల ఉపాధ్యాయులు, ఈకో క్లబ్ సభ్యులు డా. ఎన్. హరినాథ్, శ్రీ జె. వెంకటేశం, డా. జి. గణేష్, శ్రీ సుబ్రమణ్యం, శంకర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా నది పుష్కర ఘాట్ సమీపంలో వ్యక్తి మృతి



గద్వాల మార్చి 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి కృష్ణానది పుష్కర ఘాట్ లో రాజమండ్రి కి చెందిన వేముని రుక్మిణినాథ్ (60) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే ఆయన వృత్తి రీత్యా జాతకాలు చెబుతూ జీవనం సాగించేవాడు వాడు. బీచుపల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వచ్చి కృష్ణా నదిలో స్నానం చేయడానికి పుష్కర ఘాటుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు హార్ట్ ఎటాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటిక్యాల ఎస్ఐ రవి మృతుని భార్యకు చరవాణి ద్వారా సమాచారం తెలుపగా మృతుని భార్య సంఘటన స్థలానికి బయలుదేరారు.

## మల్దకల్ లో మళ్లీ ప్రారంభమైన పశువుల సంత

– రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– సర్పంచ్ చిట్టెమ్మ



మల్దకల్ మార్చి 17 (వుదయం ప్రతినిధి): మల్దకల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రైతు సంబరాల ఆవరణలో మంగళవారం పశువుల సంత ప్రారంభమైంది. సర్పంచ్ చిట్టెమ్మ పశువుల సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం పశువులు, మేకలు, గొర్రెలు సంత జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ప్రతి శనివారం గ్రామంలో కూరగాయల సంత యధావిధిగా జరుగుతుందని పశువులు, గొర్రెల సంత లేనందున ఇక్కడ ఏర్పాటు చేసినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వచ్చిన రైతులకు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సంత ప్రారంభం రోజున అధిక సంఖ్యలో రైతులు తమ ఎద్దులను, గొర్రెలు, మేకలను విక్రయించడానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డమీది సత్యమ్మ, ఈవో మాబి, వార్డు మెంబర్లు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.



మధిర మార్చి 17 వుదయం ప్రతినిధి,మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ లోని రంజాన్ ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదర సోదరీమణులకోసం జిలుగుమాడులోని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు షేక్ సుకూర్ ఇంటి వద్ద ఉన్న మసీద్ లో ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. మసీద్ లోని మౌల్సాఫ్,మౌలానా లు అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో చుక్కారాంబాబు,లింగంపల్లి అప్పారావు,గండూరి రాంబాబు,అబ్దుల్ హనీఫ్,గొల్లపల్లి శ్రీనివాసా చారి,ఊటుకూరి భాస్కర్ రావు,ఉప్పెల సాంబశివారెడ్డి,మార్త శ్రీనివాసరావు,వట్టె సైదులు,శాఖముడి బ్రహ్మయ్య,గుఱ్రాల జనార్దన్ రెడ్డి,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా భేటీ జన్మోత్సవం



సంగారెడ్డి(వుదయం): సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ ప్రత్యేక భేటీ జన్మోత్సవ కిట్లు, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాలిక జననం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఆనందదాయకమని తెలిపారు. బాలికల పట్ల సమాజంలో గౌరవం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత, జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, బాలిక జననాన్ని ఆనందంగా జరుపుకోవడం ద్వారా లింగ సమానత్వం సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబం బాలికలను గర్వంగా స్వాగతించాలని పిలుపునిచ్చారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నారాయణపేట టౌన్ మార్చి 17(వుదయం ప్రతినిధి): నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో మంగళవారం కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ కు సంబంధించిన 148 చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివా రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా ఉందన్నారు. ఈ పథకం ద్వా రా పేదలు తమ ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆనందంగా జరుపు కుంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మత్స్య సహ కార సంఘం జిల్లా అధ్యక్షు డు కాంత్ కుమార్,ఎమ్మెల్యే సహాయకుడు చిట్టెం మాధ వరెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ,ఆర్ ఐ గోపాల్ రావు,జాజాపూర్ సర్పంచ్ కే.సంగీత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మరికల్ లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**మరికల్, వుదయం**

మరికల్ ధన్వాడమండల కేంద్రంలోని మంగళవారం సూర్యచంద్ర ఫంక్షన్ హాల్లో లబ్ధిదారుల మహిళలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి అందిస్తామని ఎవరికైనా రాకుంటే అప్లికేషన్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ తహసిల్దార్ రామకోటి సర్పంచ్ గోప చెన్నయ్య ఉపసర్పంచ్ కాజా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి బెలగుంది ఈరన్న హరీష్ గోవర్ధన్ బొంత మొగులయ్య జనార్ధన్ తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం రిజిస్ట్రేషన్

**ఊరుకొండ, వుదయం**



ఈరోజు ఊరుకొండ మండల కేంద్రంలో భారతదేశపు అతిపెద్ద క్రీడా వేడుక ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి. ముఖ్యఅతిథిగా విచ్చేసిపాలమూరు పార్లమెంటు పరిధిలోని అతిపెద్ద క్రీడావేదిక నిర్వహిస్తున్న ప్రధానమంత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాలమూరు పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాలలో పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడుతున్న సందర్భంగా క్రీడాకారులు మరియు యువత ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడాస్ఫూర్తినిచాటాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుమండల అధ్యక్షుడు కే రాజేంద ర్గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి ఉపాధ్యక్షులు శివ ప్రవీణ్ రెడ్డి రవీందర్ సందీప్ మల్లేష్ అఖిల్ లక్ష్మణ్ గౌడ్, బీజేవై మండల అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి గిరిజన మోర్చా అధ్యక్షులు కిరణ్ నాయక్ రామాంజనేయులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన ఆశా కార్యకర్తల 48 గంటల ధర్నా

**సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**

**సిద్దిపేట, వుదయం**



తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు చేపట్టిన 48 గంటల ధర్నా రెండో రోజుకు చేరుకుంది. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఆశా కార్యకర్తలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెమ్యూనరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో గర్భిణీలు, బాలింతల సేవలతో పాటు అదనపు పనుల భారాన్ని తగ్గించాలని కోరారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను గాలికి వదిలేసిందని, 48 గంటల నిరసన చేపట్టినా స్పందించకపోవడం దారుణమని ఎల్లయ్య మండిపడ్డారు.నిరంతర సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడాలి. సమస్యలు పరిష్కరించే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తాం అన్నారు.ఈ ధర్నాలో జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన వందలాది మంది ఆశా కార్యకర్తలు, సిఐటియు నాయకులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నాణ్యతగా వేయాలి- పంచాయతీరాజ్ డిఈఈ బసవలింగం

**ఊరుకొండ, వుదయం**



మండలంలోని గుండ్లగుంట పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్యా తండాలో ఉపాధి హామీ పథకంలో వేస్తున్నటువంటి సిసి రోడ్లను పంచాయతీరాజ్ డిఈఈ బసవలింగం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేస్తున్నటువంటి సిసి రోడ్లను నాణ్యతగా చేయడం వల్ల కొన్ని సంవత్సరాల పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని, ప్రజా ప్రతినిధులు సీసీ రోడ్లు నాణ్యతగా వేయడానికి చేయాలని తెలిపారు. వారి వెంట మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జర్పులావత్ రమేష్ నాయక్ ఉన్నారు.

# పోలీసుల ఆరోగ్యమే సమాజ రక్షణ గజ్వేల్ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



**గజ్వేల్, వుదయం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99' కార్యాచరణలో భాగంగా మంగళవారం గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 63 మంది సిబ్బందికి ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.59 రకాల వైద్య పరీక్షలు. ఈ శిబిరంలో పోలీసులకు రక్తపోటు (BP), మధుమేహం (Sugar) వంటి సాధారణ పరీక్షలతో పాటు, సుమారు 59 రకాల వివిధ ఆరోగ్య పరీక్షలను వైద్య బృందం నిర్వహించింది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి తగిన జాగ్రత్తలు సూచించి, అవసరమైన మందులను అందజేశారు.పోలీసుల సంక్షేమానికి పెద్దపీట: డాక్టర్ అన్నపూర్ణఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ రాత్రి పగలు తేడా లేకుండా సొంత ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి శాంతిభద్రతల కోసం శ్రమిస్తున్న పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ శ్రేయస్సు సాధ్యమవుతుంది. నిరంతర విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యే పోలీసులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నరసింహులు, సీఐ రవి కుమార్, ట్రాఫిక్ సీఐ మురళి పాల్గొని సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ రాము, డాక్టర్ శ్రీధర్ నేతృత్వంలో ల్యాబ్ టెక్నీషియన్లు దొడ్డి రమేష్, జీవన, రచన, శ్రీను తదితరులు పరీక్షలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల ఉదాసీనత ఇంద్రేశం మున్సిపాలిటీలో రాజ్యమేలుతున్న అవినీతి

**సంగారెడ్డి, వుదయం**

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, కొంతమంది అవినీతి అధికారుల సహకారంతో అవి నిరాటంకంగా సాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాల వల్ల అమాయక ప్రజలు మోసపోతున్నారని, నియమాలు పాటించని భవనాల్లో ప్లాట్లు కొను గోలు చేసిన వారు భవిష్యత్తులో నష్ట పోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత మాత్రమే అధికారులు రంగం లోకి దిగుతూ కూల్చివేతలు చేపట్టడం వల్ల ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతింటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రశ్నించే వారిపై ఒత్తిళ్లు తెచ్చి, ముడుపులతో గొంతులు మూయిస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు నమోదవుతున్నాయి. నిర్మాణ దశలోనే అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, లేదంటే భవిష్యత్తులో ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఉన్నతాధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం ఆందోళనకరమని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేకపోతే అవినీతి కళ్లెం వేయకుండా ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది..కొమ్ము విజయ్ కుమార్



**వుదయం, కొండపాక**

పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరం లాంటిది అన్నారు సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్.

గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన దమ్మక్కపల్లి పల్లి గ్రామానికి చెందిన తలారి కల్యాణికి ముఖ్యమంత్రిసహాయనిధి నుండి అరవై వేల రూపాయలు మంజూరు కాగా అట్టి చెక్ ను మంగళవారం రోజు కళ్యాణి భర్త మోహన్ కు అందించారు కొమ్ము విజయ్. ఈ చెక్ మంజూరు కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతారావులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండమీది తిరుపతి, కాంగ్రెస్ పార్టీ పార్టీ ఎస్సీ సెల్ కొండపాక మండల అధ్యక్షులు ఆకారం శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు మారబోయిన పర్శరాములు, జప్తి నాచారం గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముస్త్యాల కిషన్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలి!

**ఆరోగ్య బీమా పథకాలను విస్తరించాలి**

**వృత్తి భద్రతకు చర్యలు తీసుకోవాలి**

**టీయూడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

**సంగారెడ్డి, వుదయం**



వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలని, దీనికి సంబంధించిన పథకాలను మరిన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియు డబ్ల్యుజె-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం నాడు వార్త ల్యాప్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకోవచ్చునని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా సాంకేతిక నైపుణ్యాన్ని కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి తగిన విధంగా జర్నలిస్టులము కూడా మారుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వర్క్ షాపుల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో వారి సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఉద్యోగ భద్రత పై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్తలను కవర్ చేస్తున్న సందర్భంలో ప్రమాదాలను లెక్కచేయకుండా జర్నలిస్టులు పరుగెడుతున్నారని చెప్పారు. చివరకు తమ కుటుంబాన్ని, ఎంతో విలువైన జీవితాన్ని కూడా లెక్కచేయకుండా వృత్తినిబద్ధతకు కట్టుబడి ఉంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే అనేకమంది తీవ్ర గాయాల పాలవుతున్నారని, దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా సందర్భాలలో జర్నలిస్టుల కుటుంబాలకు తీరని నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల ప్రమాద బీమా ఉన్నట్లయితే ఆయా కుటుంబాలకు ఎంతో కొంత ఆసరా కలుగుతుందని చెప్పారు. ఈ విషయంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తగిన విధంగా స్పందించాలని కోరారు. జర్నలిస్టుల భద్రతకు సంబంధించిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర అధికారులకు రాష్ట్ర అధికారులు నివేదించాల్సిందిగా యాదగిరి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మరిన్ని వర్క్ షాప్లను ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యాన్ని గ్రామీణ స్థాయి వరకు విస్తరించాల్సిందిగా కోరారు. దీనికి పి ఐ బి అదనపు డీజీ శృతి పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి వెలిగించి వర్క్ షాపును ప్రారంభించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు,గ్రామీణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో చిన్నారుల 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన బి–స్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి**

**సిద్దిపేట, వుదయం**



స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్‌లో నర్సరీ, ఎల్‌కేజీ విద్యార్థుల కోసం 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఒక తరగతిని పూర్తి చేసుకుని పై తరగతులకు వెళ్తున్న చిన్నారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ వేడుక అలరించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (బి-స్మాట్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించడం అభినందనీయమని కొనియాడారు. చిన్న వయసులోనే గుర్తింపు.. గొప్ప ప్రోత్సాహం చిన్న తరగతుల్లోనే విద్యార్థులు ఒక స్థాయి నుండి మరో స్థాయికి ఉత్తీర్ణత సాధించినందుకు గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేయడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని మల్లారెడ్డి తెలిపారు. విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రసాయన రహిత సాగే లక్ష్యం సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**సిద్దిపేట (జగదేవపూర్), వుదయం**



రైతులు రసాయన ఎరువులపై ఆధారపడకుండా, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యంగా జగదేవపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సహజ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం విజయవంతమైంది. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయం లాభసాటిగా మారాలంటే పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడమే మార్గమని తెలిపారు. వ్యవసాయాధికారి వసంత్ రైతులకు సహజ పద్ధతులపై క్షేత్రస్థాయిలో ప్రాయోగిక అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వల్ల నేల సారం దెబ్బతింటోందని, సహజ పద్ధతుల ద్వారా భూమిని తిరిగి సారవంతం చేసుకోవచ్చని ఆయన సూచించారు.శిబిరంలో రైతులకు ఈ క్రింది అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు: వీటి తయారీ విధానం మరియు భూమికి చేకూర్చే ప్రయోజనాలు. విత్తన శుద్ధి ద్వారా మొలకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే మార్గాలు. భూసారాన్ని రక్షించుకునే పద్ధతులు. ఆరోగ్యకరమైన పంటలే లక్ష్యం సహజ వ్యవసాయం వల్ల కేవలం పెట్టుబడి తగ్గడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందుతాయని అధికారులు తెలిపారు. రసాయనాల వాడకం తగ్గించడం ద్వారా రైతులు అప్పుల బారి నుండి బయటపడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి, స్థానిక రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యంపై రైతులు శ్రద్ధ చూపాలి

**రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి**

**ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం**

**దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య**

**వుదయం, దుబ్బాక**



నేటి సమాజంలో రైతులు అవసరానికి మించి పంట పొలాల్లో రసాయన ఎరువులు వాడుతున్నారని తద్వారా పర్యావరణం కలుషితమై అనారోగ్యాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని, వాటిని అధిగమించడానికి ప్రకృతి వ్యవసాయం ఒక్కటే పరిష్కారమన్నారు దుబ్బాక డివిజన్ ఏ.డి.ఏ కాంపాటి మల్లయ్య. రైతులు ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి పెంచుకొని రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక రైతు వేదికలో ప్రకృతి సేద్యంపై హైదరాబాద్ కమిషనరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు సహజసిద్ధ పద్ధతులను అనుసరించి ప్రకృతిలో లభించే వనరులను వినియోగించి పంటలను పండించాలని సూచించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ఉత్పత్తి కోసం ప్రకృతి సేద్యం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు అందించారు. పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు సహజసిద్ధమైన పద్ధతులు, పశువుల ఎరువులు, జీవామృతం వంటి వాటిని ఉపయోగించాలని సూచించారు. అలాగే రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం దుబ్బాక డివిజన్ ఏ.డి.ఏ కాంపాటి మల్లయ్య మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. విచక్షణ రహితంగా పురుగుమందుల వినియోగం పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రేణుక, నరేష్, మనోజ్ఞ, సంధ్యతో పాటు దుబ్బాక ఎఫ్‌పీవో చైర్మన్ తీపిరెడ్డి రంగారెడ్డి, సీఈవో భాస్కరెడ్డి, డైరెక్టర్లు అశోక్, నారాయణ, కనకయ్య, సాయిలు, సైదుగారి అనిల్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చాలి

**ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**



**వుదయం, దుబ్బాక**

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి దుబ్బాక పట్టణ అధ్యక్షులు దొర గళ్ళ శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు దుబ్బాక మున్సిపల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దుబ్బాక బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో దుబ్బాక ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొరగోళ్ళ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయడం లేదని 6 గ్యారంటీలు ,420 హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్రెడ్డి, సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ పుట్ట వంశీ, దిశ బోర్డ్ మెంబర్ సుంకోజు ప్రవీణ్ కుమార్, బీజేపీ కౌన్సిలర్లు గంభీర్పూర్ కనకరాజు, మెరుపుల సాయి కుమార్ గౌడ్, జిల్లా నాయకులు గాజుల భాస్కర్, ఒగ్గు తిరుపతి, మున్సిపల్ నాయకులు పెంటం కిషన్, ఇస్తారిగల్ల యాదగిరి, రాజు, పెంటం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమికి వెంటనే కంచె వెయ్యాలి

**మరికల్, వుదయం**




మరికల్ మండల కేంద్రంలోని మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ పశు వైద్యశాల సర్వే నెంబర్ 18/ఆ దాదాపు ఒక ఎకరా కబ్జాకు గురైందని దొంగ పత్రాలు తయారు చేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. డాక్టర్ మహాదేవకు వెంటనే కబ్జా గురైన దానిని కంచె ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు రాజేష్ మోహన్ రెడ్డి బాల్ రాజ్ ఆంజనేయులు తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి రూ. 60 లక్షల నిధులు

**బచ్చాయిపల్లి గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ**

**అభివృద్ధి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ**

**సిద్దిపేట (రూరల్), వుదయం**



రాష్ట్రంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బచ్చాయిపల్లి, సీతారాంపల్లి గ్రామాల్లో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో, ఉపాధి హామీ (NREGS) నిధుల ద్వారా బచ్చాయిపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే సీతారాంపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షల నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. సిద్ది పేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక నిధుల ద్వారా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, మరిన్ని నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం ప్రేమలత యాదగిరి, ఉప సర్పంచ్ అనుపమ, మండల శాఖ నాయకులు గుర్రం అంజిరెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్, దేవిరెడ్డి రాజారెడ్డి, బాబురెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు రాజ బహదూర్ రెడ్డి, అరవింద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొని గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన రామగుండం మేయర్

**పెద్దపల్లి, ఉదయం**



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామంలో మంగళవారం రోజున మేడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మరియు డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య గార్లు పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభోత్సవం చేశారు అనంతరం రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కు భూమి పూజలు నిర్వహించిన గౌడ కుటుంబాలు, మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య గార్ల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభోత్సవం చేశారు.

మేడిపల్లి గౌడ కుటుంబాలు అందరు కలిసి మేకతో రేణుక ఎల్లమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం మేయర్ మహంకాళి స్వామి ని డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య ను ఘనంగా సన్మానించారు రేణుక ఎల్లమ్మ తల్లి కార్యక్రమాన్ని నిర్వహించిన గౌడ సంఘాన్ని మేయర్ మహంకాళి స్వామి అభినందించారు. అనంతరం రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గౌడ కుటుంబాలకు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆరాధ్య దైవమని ఎల్లమ్మ తల్లి యొక్క గుడి నిర్మాణం చేయడం అభినందనీయమని రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు రామగుండం ప్రజల మీద ఉండాలని గుడి నిర్మాణం కు మా వంతు సహకారం ఉంటుందని గౌడ కుటుంబ సభ్యులందరూ కూడా ఐకమత్యంగా ఉండాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్,తో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు గడ్డం శ్రీనివాస్, ముస్తఫా, బొడిగ ప్రియా భరత్ గౌడ్, మేరుగు భూలక్ష్మి లింగమూర్తి, దూళికట్ట సతీష్ ఒకటో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గుర్రాల మల్లేష్ యాదవ్, మేరుగు అభిషేక్ తోపాటు మేడిపల్లి గౌడ సంఘం మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుండి సమ్మె

**పెద్దపల్లి, ఉదయం**



విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుండి సమ్మెకు దిగుతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లా యిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఇజెఏసి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తూళ్ళ నాగరాజు హెచ్చరించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలపై తెలంగాణ జెన్ కో (టిజి జెన్ కో), ట్రాన్స్‌కో (టిజి ట్రాన్స్‌కో), ఎస్పీడిసిఎల్ (టిజి ఎస్పీడిసిఎల్), ఎన్పీడిసిఎల్ (టిజి ఎన్పీడిసిఎల్) సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లకు (సిఎండి) సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఇందులో భాగంగా ఈ నెల 26, 30 తేదీల్లో డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నా, ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటా వార్పు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 7న 'ఛలో వరంగల' పేరిట ఎన్పీడిసిఎల్ (టిజి ఎన్పీడిసిఎల్) కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడతామని, అప్పటికీ స్పందన లేకపోతే ఏప్రిల్ 8న ఉదయం 9 గంటల నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు.

# బాల్య వివాహ రహిత గ్రామంగా బ్రాహ్మణపల్లి

**పెద్దపల్లి, ఉదయం**




ఈరోజు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన బాలల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా చందన గారు మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణలో కమిషన్ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. బాల కార్మికులు, పాఠశాల విడిచిపెట్టిన పిల్లలు (డ్రాప్‌అవుట్స్), చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, దేశంలోనే బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించబడిన తొలి గ్రామంగా బ్రాహ్మణపల్లి గుర్తింపు పొందే అవకాశముందని తెలిపారు. ఈ ఘనత సాధించడానికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీ వేణుగోపాల్ రావు గారు, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ & సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, సీడీపీఓ (పెద్దపల్లి, మంథని), అదనపు DRDO, ఎంపీడీఓ, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎంఈఓ, హెచ్ఎం మరియు గ్రామ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయులే మూలస్థంబాలు

## ఎస్సి టి చైర్మన్ సాయిని ప్రసాద్ నేత

**జన్నారం, ఉదయం**



ప్రజలకు అధికారులకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేశాలా పత్రికలలో రాసి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో పాత్రికేయులది కీలకపాత్ర అని ఎస్.సి.టీ చైర్మన్, టి ఎన్ ఎం వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు చిలువేరు నరసయ్య, మండల అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్,ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, కోశాధికారి శీల చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు మేడ మురళి, కొండపెల్లి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి గోనెసత్యం, సంయుక్త కార్యదర్శులు నిమిష కవి రాజేందర్, ఐలవేని నరసయ్య, మధిర సతీష్, ముఖ్య సలహాదారులు పూదరి సత్యనారాయణ, తాటి శ్రీనివాస్, కందుల రమేష్ మరీయు వెంకట పనిరాజు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయిని ప్రసాద్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మాజీ అధ్యక్షుడు నరసయ్య ఎంతో కృషి చేశారని,ప్రస్తుత నూతన కార్యవర్గం కూడ మిగితా పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే పాత్రికేయ రంగం ప్రజా సమస్యల పరిష్కారం సమాజ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెట్పెల్లి సత్యం, వొల్లాల నర్సా గౌడ్, జునుగురి మల్లయ్య, సింగం రమేష్, వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన

**జన్నారం, ఉదయం**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లమాధ్యమ పాఠశాలలో మంగళవారం రోజున మండల ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ సందర్భంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,ఒకవేళ అనుకోకుండా సంభవించిన గానీ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు మండల ఫైర్ అధికారి శ్రీనివాస్ క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ సతీష్, టెక్నికల్ ఫైర్ ఫైటర్లు వినోద్ ,ప్రశాంత్ ఫైర్ ఫైటర్ కళ్యాణ్, పాఠశాల కరస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్



**పెద్దపల్లి, ఉదయం**

ఈరోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచల గారిని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు వారి వెంట 3వ వార్డ్ కౌన్సిలర్ మొలుగురి కమల్, AGP ఉప్పు రాజు గారు పాల్గొన్నారు.

# ప్రజలు... మోసపోవద్దు



**పెద్దపల్లి, ఉదయం**

జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి నందు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలు జిల్లా కలెక్టర్, పెద్దపల్లి గారి నేతృత్వంలో వారధి సొసైటీ ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి. కావున ఉద్యోగం కావాలనుకునే ఆశావహులు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వారధి సొసైటీలో నమోదు చేసుకోవచ్చు. మధ్యవర్తులు, దళారులు చెప్పే మాటలకు మోసపోవద్దు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే నమ్మకండి. అదేవిధంగా మా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి సర్వదా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మేము మరియు మా సిబ్బంది ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటాము అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నందిమేడారం ఆసుపత్రి నూతన భవనాన్ని పరిశీలించిన సూపరింటెండెంట్



**పెద్దపల్లి, ఉదయం**

సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి గారు నందిమేడారం ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.అలాగే ప్రభుత్వంనుంచి ఆసుపత్రికి అందించిన వైద్య పరికరాలను కూడా పరిశీలించి, వాటి వినియోగంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నందిమేడారం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అం దించేందుకు ఈ ఆసుపత్రిని అత్యంత త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసు పత్రి ప్రారంభానికి కావలసిన అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

# పథకాలు అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం



**పెద్దపల్లి, ఉదయం**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల విషయాలను తెలియపరుస్తూ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతి యువకులకు హామీలను విస్మరించడం జరిగిందని అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని వితంతు వృద్ధులకు పింఛన్లు రైతులకు రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ సకాలంలో చెల్లించాలని రుణమాఫీ సంపూర్ణంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు 1,00,116/- లతో పాటు తులం బంగారం ఇవ్వాలని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500/- చెల్లించాలని పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామని అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుద్యోగులకు యువతి యువకుల సమస్యలను వితంతు వృద్ధులకు పెన్షన్లను నిరుపేద ఇల్లు లేని వారికి ఇండ్లను మహిళా సమస్యలను రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి పెద్దపల్లి మండల శాఖ పక్షాన కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు. పోల్సాని సంపత్ రావు. దాడి సంతోష్. మేకల శ్రీనివాస్. వోల్లే తిరుపతి. కందుల సదయ్య. మామిడి ఉమేష్. శిరాలపు మహేష్. రెండ్ల వేణు. తదితరులు పాల్గొన్నారు.

# పలు హోటళ్లలో సివిల్ సప్లయి అధికారుల ఆకస్మిక తనిఖీలు



**పెద్దపల్లి, ఉదయం**

ఈరోజు సివిల్ సప్లయి అధికారులు సుల్తానాబాద్ ప్రాంతంలో వివిధ హోటళ్లలో ఆకస్మిక తనిఖీ లు చేయగా గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 8 సిలిండర్లను సీజ్ చేసి 5 హోటళ్ల పై కేసులు నమోదు చేయడం జరిగింది.

# హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు

**కరీంనగర్, ఉదయం**



సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూసమ్మేలనసమితి గా ఈ కమిటీ కి ఈ సందర్భంగా నామకరణం చేశారు. పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కమిటీ కి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్, కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్, కోశాధికారిగా గంద్ర సత్యనారాయణ మహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావు లూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత, ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు. చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి, మండల కార్యవాహ మాదాసు విక్రమ్, మండల వ్యవస్థాప్రముఖ్ తాడెం ఐలయ్య, శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ " పై మానేరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**కరీంనగర్, ఉదయం:**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం రామగుండం వారి ఆధ్వర్యంలో మానేరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో " సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ " పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ బి.భిక్షపతి పాల్గొని ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు మరియు ప్రత్యామ్నాయ మార్గాల గురించి వివరించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించబడింది. సుమారు 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి రావు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణి

**కరీంనగర్, ఉదయం:**




విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి టూల్ కిట్స్ పంపిణీలో భాగంగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా శిక్షణ పూర్తయిన వారికి మంగళవారం కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నగునూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు 15000 రూపాయల విలువ గల కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దేశంలోని లక్షలాది మంది లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. 18 రకాల కుల వృత్తుల వారికి శిక్షణతో, సర్టిఫికెట్ ,మూడు లక్షల వరకు రుణ సదుపాయం, టూల్ కిట్స్ ను ఈ పథకం ద్వారా పొందవచ్చన్నారు.విశ్వకర్మ యోజన పథకం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందని, ఎంతోమందికి ఈ పథకం అండగా నిలిచి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. కులవృత్తుల ప్రోత్సాహం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందిస్తున్న విశ్వకర్మ యోజన స్కీంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులవృత్తులు నిలదుక్కుకోవడానికి విశ్వకర్మ యోజన ద్వారా చేయూతనందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కరీంనగర్లో స్కీం అమలు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, కొమురయ్య, గ్రామ సర్పంచ్, సాయిల్ల శ్రావణి, మహేందర్ జిల్లా నాయకులు, కొత్తకొండ దీపక్ తేజ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు అఫ్రోజ్, బూత్ అధ్యక్షులు ఆవుల రాజు, వరి అజయ్, సాయిల్ల వినయ్, బీజేపీ నాయకులు దావు సంతోష్, మోహన్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, శ్రీనివాస్, హరీష్, వెంకటేష్, సచిన్ సంజయ్, వేణు, మదన్, కుమార్, వెంకటేష్, గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**కరీంనగర్, ఉదయం**




మహమ్మద్ ప్రవక్త బోధనలు చాలా విలువైనవని మరియు మానవ శ్రేయస్సుకై ఉపకరిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్లోని కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్ లో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఇఫ్తార్ విందుకు సుడా చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు చేసేటువంటి కఠినమైన ఉపవాస దీక్ష చాలా సత్ఫలితాలు ఇవ్వడమే కాకుండా వారి యొక్క జీవితంలో విజయాలు అందిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వాళ్ళు చెప్పారు. నరేందర్ రెడ్డి చేసేటువంటి సేవలు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆరంభం నాటి నుండి ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని మరియు ప్రవక్త యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని మరియు సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కుమార్, పలువురు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష స్వాములతో భిక్షలో పాల్గొన్న బీజేపీ... నాయకురాలు కొండ మీరాతాయి

**నాగిరెడ్డిపేట, ఉదయం**



మండలంలోని చినూర్ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ దీక్ష కార్యక్రమంలో భాగంగా భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి పాల్గొని స్వాములతో కలిసి భిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి స్వామి, వెంకన్న స్వామి, వార్డు మెంబర్ నాగరాజు, బీజేపీ నాయకులు శివరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విత్తన బంతుల తయారీ

**కామారెడ్డి ప్రతినిధి, మార్చి 17 (వుదయం):-**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎకో క్లబ్, వృక్షశాస్త్రం, ఫారెస్ట్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులతో విత్తన బంతుల తయారీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రాణవాయువును అందించడమే కాకుండా, సకల జీవరాశికి ఆహారం, ఆశ్రయం కల్పించే మొక్కలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి విత్తన బంతుల తయారీ ఒక సులువైన, ప్రభావవంతమైన మార్గమని ఆయన కొనియాడారు. ఈ బాధ్యతాయుతమైన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దినకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, అధ్యాపకులు శ్రీవల్లి, స్వాతి, శ్రీలత, వెన్నెల, రమణలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# జాప్తి జానకంపల్లిలో కబడ్డీ క్రీడాకారులకు డ్రెస్ కోడ్ స్పాన్సర్

**నాగిరెడ్డిపేట,(వుదయం):**

మండలంలోని జాప్తి జానకంపల్లి గ్రామంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా నాగిరెడ్డిపేట బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి, సభాత్ కృష్ణ కబడ్డీ క్రీడాకారులకు రూ.8,000 విలువైన డ్రెస్ కోడ్‌ను స్పాన్సర్ చేశారు .ఈ సందర్భంగా కొండ మీరాతాయి మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా క్రీడల ద్వారా మంచి మార్గంలో నడవాలని, అదే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాప్తి జానకంపల్లి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు, మాజీ ఎంపీటీసీ దేవిసింగ్, ఉప సర్పంచ్ బాలరాజ్, రాజు, జోడు సాయిలు, వార్డు సభ్యులు శివయ్య, బాబు, సాయిలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో మెల్లకుంట తండా విద్యార్థి ప్రతిభ

**నాగిరెడ్డిపేట్,వుదయం:**



జవహర్ నవోదయ విద్యాలయం ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో నాగిరెడ్డిపేట్ మండలం మెల్లకుంట తండాకు చెందిన కొర్ర నిహాల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించాడు.నిహాల్, కొర్ర వసేందర్ కుమారుడు కాగా, కొర్ర వర్జ నాయక్ మనుమడు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన ఈ విద్యార్థి సాధించిన విజయం కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.నిహాల్ విజయంపై తండా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, అతని సాధన గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆటల పోటీలు



**పరకాల మార్చి 17 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం రోజున విద్యార్థులకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు చెస్, క్యారమ్స్, షటిల్, టెన్నికాయిట్ మరియు క్రికెట్ పోటీలను నిర్వహించారు. దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని నిత్యజీవితంలో క్రీడల వలన శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, క్రీడా స్ఫూర్తి అలవడుతుందని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.మల్లయ్య, ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ జి. రామకృష్ణ, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ రేణ ఈశ్వరయ్య అధ్యాపకులు డాక్టర్ టి. భీమారావు, బి .మహేంద్రరావు, డాక్టర్ జి.కల్పన, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ కె.జగదీష్ బాబు, ఎం. సమ్మయ్య, డాక్టర్ జి. పావని, ఎస్. రాజశ్రీ , లైబ్రేరియన్ డాక్టర్ గుండా రాజేశ్వర్ కుమార్ , డాక్టర్ డి సంజయ్ కుమార్, డాక్టర్ జి. స్వప్న, ఆరుట్ల అలేఖ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల సమస్య జర్నలిస్టుల అందరి



**ఖమ్మం ,వుదయం బ్యూరో మార్చి 17:**

యూనియన్లు, సీనియర్ జర్నలిస్టులు, జూనియర్ జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యమ సంఘాలకు ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు తమవంతుగా ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతామని, ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుపరచుకునేంత వరకు మేము కూడా మీ వెంట ఉంటామని మద్దతు ప్రకటించి, రెండు రోజుల్లో ప్రత్యక్ష కార్యచరణకు హామీ ఇచ్చిన జర్నలిస్టు మిత్రులందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాల జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి

# రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక

- **సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్**
- **మాగిలో రంజాన్ తో ఫాల పంపిణీ**

**నిజాంసాగర్ మార్చి 17 (వుదయం ప్రతినిధి) :**



రంజాన్ పవిత్ర మాసం శాంతి సౌభాతృత్వానికి ప్రతీక అని సర్పంచ్ గుర్రపు సుమిత్ర అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మైనార్టీ సోదర సోదరీమణులు పండుగను ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాలను మంగళవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాగి సర్పంచ్ గుర్రపు సుమిత్ర ఆధ్వర్యంలో లబ్ధిదారులకు తోఫాలను అందజేశారు.ఈ సందర్భంగా మాగి సర్పంచ్ గుర్రపు సుమిత్ర మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదర భావం, ఐక్యతను పెంపొందించే పవిత్ర కాలమని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం తోఫాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రపు శ్రీనివాస్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని చెప్పారు. పేద మైనార్టీ కుటుంబాలకు సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రంజాన్ తోఫాలను అందించడం గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని మతాల ప్రజలకు సమాన గౌరవం లభిస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేంగారం కవిత పండరి,వార్డు సభ్యులు రాజ్యం సాయిలు, కాశవ్వ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న పత్రికలను ఆదుకోండి

- **ఆర్థిక మంత్రికి టీయుడబ్ల్యూజే వినతి**

**పెద్దపల్లి, మార్చి-17 (వుదయం ప్రతినిధి) :**

చిన్న, మధ్యతరగతి పత్రికలకు దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ కోరారు. మంగళవారం రోజు శాసన సభలోని ఛాంబర్ లో టీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. దాదాపు రెండేళ్లుగా చిన్న, మధ్యతరగతి పత్రికలకు బిల్లులు చెల్లించకపోవడంతో పడరాని తిప్పలు పడుతున్నారని, కనీసం కుటుంబంతో ఆనందంగా పండగ కూడా జరుపుకోలేని పరిస్థితిని అనుభవిస్తున్నారని విరాహత్ అలీ మంత్రి దృష్టికి తెచ్చారు. ఒక్క పెద్ద పత్రికకు చెల్లించే బిల్లుతో, వందలాది చిన్న, మధ్యతరగతి పత్రికలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల ఫైలును వెంటనే క్లియర్ చేయాలని ఆయన కోరగా, భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని కిరణ్ కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

# గంజాయి కేసులో నేరస్తుడి అరెస్ట్

**పరకాల మార్చి 17 (వుదయం ప్రతినిధి):**



గత సంవత్సరం తేదీ 06.03.2025 రోజున చర్లపల్లి గ్రామములో గంజాయి తరలిస్తున్నారన్న సంచారం మేరకు అక్కడకు వెళ్లగ అక్కడ గంజాయి తో ఉన్న ఇద్దరు నిదితులను A1. పాపల్ బాలయ్య తండ్రి నారాయణ, వయస్సు: 25 సంవత్సరాలు, నాగులూరు గ్రామం చిత్రకొండ మండలం కలిమెల మల్కన్ గిరి జిల్లా. ఒడిషా A2. ముదిగొండ ప్రశాంత్ బాబి తండ్రి దేవానందం, వయస్సు: 24 సంవత్సరాలు, వికలాంగుల కాలనీ, పాల్వంచ టౌన్, భద్రాది కొత్తగూడెం జిల్లా పట్టుకొని వారి వద్ద నుండి 2.840 kg ల గంజాయి సీజ్ చేసి Cr.no 58/2025 U/S 8© R/w 20(b)(ii)(B) NDPS act of Parkal ps కేసు నమోదు చేయడం జరిగినది. దాని యందు గల నలుగురు నిదితులలో మరియొక నేరస్తుడి అయిన A4 గోపగాని అభిషేక్ బబ్లు తండ్రి విద్యాసాగర్, వయస్సు 22 సంవత్సరాలు, కులం: గౌడ, డిగ్రీ 3వ సంవత్సరం విద్యార్థి తిరుమలాపూర్ గ్రామం చిట్యాల మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కూడా పట్టుకొని అతన్ని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అట్టి నిదితులలో పరారీలో ఉన్న మరో నిందితుడు అయిన A3: పరుషవేణి వెంకటేష్ తండ్రి మల్లయ్య( లేట్), వయస్సు:25 సంవత్సరములు కులం ముదిరాజ్, వృత్తి: బట్టల వ్యాపారం హమాలి కాలనీ, పాల్వంచ గ్రామము, మరియు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం చెందిన వ్యక్తి మంగళవారము రోజున తేదీ:17.03.2026 మధ్యాహ్నం 2 గంటలకు నడికుడ చౌరస్తా వద్దకు రాగా అట్టి సమాచారం తెలుసుకున్న పరకాల ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్ తన సిబ్బందితో వెళ్ళి అట్టి నిందితుణ్ణి అదపులోకి తీసుకొని అతని వద్ద నుండి మొబైలు ఫోన్ సీజ్ చేసి నిందితుణ్ణి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

# వైద్య కళాశాల ఏఓను కలిసిన నేతలు



**ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 17**

ఆడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పదోన్నతి పొంది ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ ఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సరిత ను టీఎన్జీవో నాయకులు మర్యాదపూర్వాకంగా కలవడం జరిగింది. కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది విధుల్లో జాయిన్ అయినా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలపడం జరిగింది. ఈమె గతంలో ఇదే కళాశాలలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించారు. కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం శాఖపరమైన పదోన్నతులు కల్పించడంతో ఈమెకు ఇక్కడే ఏవో పోస్టింగ్ లభించింది. అనంతరం ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగా ఉండాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జయపాల్ , టీఎన్జీవో మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షులు సిహెచ్ సైదులు, సీనియర్ సహాయకులు వాణి, టిఎన్జీవో నేలకొండపల్లి యూనిట్ ఉపాధ్యక్షులు కందుల విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్

- **పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సీఐ రాం నర్సింహారెడ్డి**

**ధర్మపురి, మార్చి 17 (వుదయం ప్రతినిధి) :**

ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన '99 డేస్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్ర మాన్ని ఉత్సాహంగా నిర్వహిం చారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది అంతా ఏకమై స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు.సీఐ రాం నర్సింహా రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై జి.మహేష్, పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్టేషన్ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ కేవలం కార్యాలయాలే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశు భ్రత పాటించడం వల్ల సీజనల్ వ్యాధు లు దరిచేరవని పేర్కొన్నారు.ప్రజలకు ఆదర్శంగా నిలిచేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# ఆరు గ్యారంటీల ఫైల్ ను పక్కన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**జన్నారం,మార్చ్17 (వుదయం విలేకరి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయడంలో విఫలమైందని మంగళవారం రోజున మండల బీజేపీ అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో తహశీల్దార్ రామ్మోహన్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసా, మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి వంటి కీలకమైన వాగ్దానాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజల పక్షాన బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి,జిల్లా, రాష్ట్ర నాయకులు కొంతం శంకరయ్య,బద్రి నాయక్,వెయికండ్ల రవి, రమేష్ గౌడ్,సంతోష్ నాయక్, పిట్ట రాజారావు ,తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అవగాహన కార్యక్రమం




**పరకాల మార్చ 17 (వుదయం ప్రతినిధి):**

నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేసే ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన రైతులకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ రైతు వేదిక నడికుడలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను జిల్లా వ్యవసాయ అధికారి హనుమకొండ రవీందర్ సింగ్ ,సహాయ వ్యవసాయ సంచాలకులు(పరకాల) జగదీశ్వర్ రెడ్డి మరియు ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా వ్యవసాయ శాఖ మాత్యులు చెప్పిన సందేశాన్ని ప్రకృతి వ్యవసాయ రైతులకు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్, రామకృష్ణ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# దేశవ్యాప్తంగా 133 అమృత భారత్ ట్రెయిన్‌లు

- **పేదలకు వరం: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**

**న్యూఢిల్లీ:**



దేశవ్యాప్తంగా 133 అమృత భారత్ ట్రెయిన్‌ల తయారీ వేగంగా కొనసాగుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పేద మరియు మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రెయిన్‌లను ప్రత్యేకంగా రూపకల్పన చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.తక్కువ ధరలో ప్రయాణం అందించడమే కాకుండా, మెరుగైన సౌకర్యాలు, శుభ్రత, సౌకర్యవంతమైన సీట్లు వంటి అంశాలు ఈ ట్రెయిన్‌ల ప్రధాన ప్రత్యేకతలుగా ఉంటాయని చెప్పారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతికతతో ఈ ట్రెయిన్‌లను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, వేగవంతమైన మరియు సురక్షిత ప్రయాణాన్ని అందించేందుకు ఈ ట్రెయిన్‌లు సిద్ధమవుతున్నాయి. దీర్ఘదూర ప్రయాణాలకు అనుకూలంగా ఉండేలా వీటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రైల్వే శాఖ అభిప్రాయం ప్రకారం, ఈ అమృత భారత్ ట్రెయిన్‌లు దేశంలోని ప్రతి పేద కుటుంబానికి వరంగా మారనున్నాయి. చౌకగా మరియు సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తాయని మంత్రి పేర్కొన్నారు.



# రైతులకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ

**లక్షెట్టిపేట, మార్చి 17 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని చందారం క్లస్టర్ రైతులకు పట్టణంలోని స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, ప్రయోజనాలను రైతులకు వివరించారు. అనంతరం క్లస్టర్ రైతులకు కిట్లను, భూసార పరీక్ష పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పొనకల్ రైతు వేదికలో రైతులకు కిట్ల పంపిణీ




**జన్నారం,మార్చ్17 (వుదయం విలేకరి):**

జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ రైతు వేదికలో మంగళవారం రోజున జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కు ఎన్నుకోబడిన ధర్మారం, లింగయ్య పల్లె ,చింతలపల్లె గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు చేశారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ ,జన్నారం క్లస్టర్ మల్యాల త్రిసంధ్య లు 125 మంది రైతులకు కిట్లతో(బ్యాగ్, క్యాలెండర్, పెన్,నోట్ బుక్,డైరీ,టోపి) పాటు ఐడి కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దివ్య, అక్రమ్, సర్పంచులు కొత్తపల్లి వనిత శ్రీనివాస్, పంజాల సురేష్, ఉపసర్పంచ్ లు పిండి నరేష్, మహేందర్, రైతులు పాల్గొన్నారు.





# బేకరీలు చికెన్ సెంటర్లపై సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లాలోని వివిధ బేకరీలు మరియు చికెన్ సెంటర్లపై మంగళవారం సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 6 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం (సీజ్) చేసుకున్నారు.అలాగే, ఎవరూ అక్రమ నిల్వలు మరియు అక్రమ అమ్మకాలు చేయరాదని సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గృహ వినియోగానికి కేటాయించిన సిలిండర్లను వాణిజ్య వంటలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి నష్టం కలగడమే కాకుండా, అర్హులైన గృహ వినియోగదారులకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. అందువల్ల, ఎవరూ గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించరాదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ వినియోగం ఎవరైనా చేస్తూ పట్టుబడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిత్యావసరాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.అదేవిధంగా, అన్ని వ్యాపార సంస్థలు ప్రభుత్వ నిబంధనలు మరియు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.

# జర్నలిస్టుల పోరాటానికి జాగృతి మద్దతు




- **ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి**
- **మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**
- **జాగృతి రాష్ట్ర కార్యదర్శి భానోత్ కిసాన్ నాయక్**

**ఖమ్మం వుదయం బ్యూరోమార్చి 17 :**

ఇండ్ల స్థలాల కోసమై గత రెండు రోజులుగా జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి మద్దతు పలుకుతూ, జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని జాగృతి రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, జాగృతి జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం నుండి గత రెండు రోజులుగా ఇళ్ల స్థలాల సాధనకు జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ... జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత పాలకులు జర్నలిస్టులకోసం కేటాయించిన 23.02 ఎకరాల భూమిని కేటాయించారని, ప్రస్తుత పాలకులు వారిచ్చిన హామీ మేరకు వెంటనే ఇండ్ల స్థలాలను జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గత రెండు సంవత్సరాలుగా అక్రిడిటేషన్ కార్డులు కూడా మంజూరు చేయక ఇబ్బంది పడుతున్నారని, డిజిటల్ మీడియా, కేబుల్ ఛానల్స్, పిడిఎఫ్ పత్రికలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే జాగృతి ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా కార్యదర్శి వనం నాగేందర్ బంజారా జాగృతి జిల్లా అధ్యక్షులు జి రాజ్ కుమార్ నాయక్, యువజన సంఘ నాయకులు ఎస్.కె ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

